# అశ్రుధార

## సుమన్



కన్నీళ్ళు కళ్ళల్లోనుంచి జారినా హృదయాన్నుంచే. జీవితంలో ఒక్కసారైనా కన్నీళ్ళు విడవకుండా ఎవరూ వుండరు.

కన్నీళ్ళు కొన్ని అనుభూతులు మిగుల్చుతాయంటే నేను నమ్ముతాను.

యీ విషయాలు నాకు అంతకుముందు తెలియవు. నా జీవితం చాల సాఫీగా ఓ చిన్న వాహినిలా దొర్లి యిరవై రెండో మలుపు దగ్గర ఆగింది. యింతవరకు యీ వాహినిలో ఎటువంటి అలల కదలిక, ఎటువంటి సవ్వడి లేదు. అలా ఎందుకు లేదో నాకు తెలియదు కాని, జీవితంలో అనుభవాల ద్వారా కొన్ని పాఠాలు నేర్చుకోగలనన్న నమ్మకం నాకు వుంది.

నేను వుద్యోగం చేయవలసి వచ్చింది. వుద్యోగంలో చేరిన తర్వాత ఆ వూళ్ళో రూమ్ సంపాదించటం కొంచం కష్టంగానే జరిగింది. రూము చాల బాగుంది. ఎల క్ట్రిసిటీ, చక్కని గాలి వస్తుంది. అద్దె కూడ చాల తక్కువ. నేను గది ఎలా వుండాలని అనుకుంటానో అలాగే వుంది.

నేను ఆ గదిలోకి ప్రవేశించటమే జీవితపు మొదటి అనుభవపు సోపానం మీద అడుగిడటము.

మొదటిరోజు కొంచం క్రొత్తగా వుంది. పుస్తకాలను, సామాన్లు, బెడ్డింగ్ వగైరాలను సర్ది తేలికగా గాలి పీల్చాను. ఎంత లేదన్నా బ్రహ్మచారికి కూడ కొన్ని బాధ్యతలున్నాయి. పుస్తకాలు సర్దటం, బెడ్డింగ్ పరుచుకోటం, స్టౌ వెలిగించి కాఫీ కాచుకోటం లాంటివి 'బ్రహ్మచారివార్కు'కు [illegible]

కొన్ని బాధ్యతలు వాటంతట అవే వెంటాడుతూ వుంటాయి. వీటని వెనక్కి నెట్టే అధికారం, శక్తి మనిషికిలేదు.

యిలా ఆలోచించుకొంటూ వుండగానే గాజుల చప్పుడయింది. ఆలోచనల పుటల్ని మూసి ఎదురుగా చూశాను.

ఎదురుగా ఓ యువతి నిల్చుని వుంది. చేతిలో ఫలహారం ప్లేటు, మరో చేతిలో కాఫీ గ్లాసు వున్నాయి. వయసు, సుమారు యిరవై సంవత్సరాలు వుంటాయి. పెళ్ళి అయిన చిహ్నాలు ఆమె మెడలో ఎక్కడా అగుపడటంలేదు. ఆమె ముఖం వంక చూస్తూ నిశ్చేష్టుడనయ్యాను.

ముఖం నిండా స్ఫోటకం మచ్చలు వున్నాయి. ఆమె అందవికారిగా లెక్కించవచ్చు. తన కురూపితనాన్ని గురించి బాధపడుతున్నట్లుగా కన్నులు చెప్తున్నాయి. నల్లగా వున్న కన్నులు నీళ్ళతో తడిసి వుబికి వున్నాయి. అతళ్ళ అడుగున కొన్ని ఆవేదనా స్రవంతులు దాగివున్నాయని గ్రహించాను.

"కాఫీ తీసుకోండి" అని ఫలహారం ప్లేటు ముందు వుంచింది. ఫలహారం, కాఫీ క్రింది గదిలో నుంచి పైకి ఎగుమతి అయివచ్చాయి. వాటిని ఖాళీ చేసేలోపలే ఆమెను గురించి అంతా తెలుసుకున్నాను.

ఆమె సురమ. యింటి యజమాని ఏకైక పుత్రిక. యజమాని లేడు. ఆయన యీ లోకాన్ని వదిలేసి చాల సంవత్సరాలు అయిందట. యీమె బి. యస్.సి ప్యాసయి ఖాళీగా వుంది.

ఆమె వివరాల కన్నా నన్ను ఆలోచించుకోటానికి అవకాశమిచ్చింది ఆమె అందం.. సృష్టిలో సౌందర్యానికి చాల స్థానం వుంది. జీవితంలో కూడ వుంది. జీవితం కూడ సృష్టి అయినప్పుడు బాహ్యంగా కొన్నిటిని జీవితంలో యిముడ్చుకోక తప్పదు.

ఆడది అందంగా వుంటేనే ప్రపంచం ఆమె వంక చూస్తుంది. సంతోషిస్తుంది, అనుభవించుతుంది. బాహ్య సౌందర్యానికి అలవాటుపడ్డ లోకానికి స్త్రీ అందం మత్తు లాంటిది. ఆ మత్తు లేకపోతే ప్రపంచం హింసించటానికి ఏవిధంగాను సంకోచించదు.

సురమ హృదయంలో ఎటువంటి అగ్ని గోళాలు మ్రోగుతూ వుంటాయో నాకు తెలుసు. తను అందంగా లేదని తెలిసి ఆమె రోదించుతుంది. అద్దంలో ముఖం చూస్తు కొన్నప్పుడు ఆ మచ్చలు వెలిగా నవ్వుతూ వుంటే ఆమె గుండెలు ఎటు జారిపోతాయో!

తన స్త్రీత్వం మీద నమ్మకం పోగొట్టు కొంటూ వుంటుందా?

స్త్రీని జీవితాన్నుంచి చాలవరకు వంచించు తున్నారు. సృష్టి నుంచి కూడ వంచించితే ముందు ఏమి వుందని అనుకొంటుంది? ఏదైనా హృదయం పొందలేని స్థానం రూపం పొందుతుంది.

యీ ప్రపంచానికి స్త్రీ అంటే అసూయ
యీ సృష్టికి స్త్రీ అంటే కోపం—
జీవితానికి స్త్రీ అంటే అసహ్యం—
అనుభూతులకు స్త్రీ అంటే భయం—

ఆమెను చూచిన తరువాత యీ ప్రకృతి మీద, యీ లోకం మీద విపరీతమైన ద్వేషం కల్గింది. అయితే వాటిని ప్రకటించ టానికి, ఆమె ఆవేదనను తొలగించటానికి నేను కొంత ప్రయత్నం చేయవలసి వుం టుంది. నాలాంటి మనుషులకు భయమైనా, నాలాంటి మనుషులను అనుసరించటం అలవాటులేదు కనుక ఆ ప్రయత్నం నేను చేయగలననే నమ్మకం నాకు వుంది.

ఓ రోజు వుదయం ఆమె నా గదిలోకి వచ్చింది. అప్పటికే నేను ఆ గదిలోకి వచ్చి వారంరోజులు దాటింది.

"వుద్యోగంలో చేరాలనుకొంటున్నాను. మీరేమంటారు?" అంది. ఆమె వుద్యోగం చేస్తుందంటే నేను ఆశ్చర్యపడను. ఆడది ఆమాత్రం చేస్తే అంత ఎక్కువ సాహసమని కూడ అనను.

"చాల బాగుంటుంది. ఏమిటి వుద్యోగం?" అన్నాను.

"మా ఆఫీసులోనే. యల్. డి. సి.గా యిస్తానన్నారు. చేద్దామని వుంది." అని అంది.

"కంగ్రాచ్యులేషన్స్. యింత త్వరగా యీ వూళ్ళోనే వుద్యోగం సంపాదించినందుకు చాల సంతోషం. వుండండి యిప్పుడో కాఫీ యిస్తాను." అని లేచాను.

ఆమె పెదవుల మీద చిరునవ్వు తెచ్చు కొని కూర్చుంది. కొంచంగా విరిసిన పెదవు లలో నుంచి తెల్లని పలువరుస తళుక్కున మెరిసి మాయమయ్యింది. అయితే, ఆ విరి సిన పెదవులలో ఆవేదనా చలనమే ఎక్కువగా అగుపడింది.

ఆమెనుంచి దృష్టి మళ్ళించి ఫ్లాస్కులో కాఫీ గ్లాసులో పోసి ఆమెకిచ్చి "ఉద్యోగం సంపాదించినందుకు కంగ్రాచ్యులేషన్స్‌తో, పాటు కాఫీ కూడ అనుకోండి" అన్నాను.

ఆమె గ్లాసు అందుకొని "థాంక్స్" చెప్పింది.

ఆమె కాఫీ సిప్ చేస్తుంటే అన్నాను, "బహుశా కాఫీ ఎవరు చేసి వుంటారో గ్రహించే వుంటారనుకొంటాను."

"మీరే చేసి వుంటారు. మీరు రోజు స్టౌతో కుస్తీపడటం నేను చూస్తూనే వున్నాను లెండి."

అని ఆమె నా ముఖం వంక చూడటం నేను గమనించకపోలేదు. ఆమె అలా నవ్వుతూ వుంటే ఎంతో హాయిగా వుంటుంది. ఆమె కళ్ళల్లో విషాదరేఖలు తొలగిపోవాలని, ఆమె ముఖం సంతోషంతో వెలగాలని ఆశిం చుతాను.

ప్రతివాడిలోను కొంత విషాదం దాగి వుంటుంది. అది అవకాశం వచ్చినపుడు పొంగి పొర్లుతుంది. జీవితంలో అతివిషాదంలో ఓ కన్నీటి బిందువు వదలగలిగితే ఆతర్వాత చచ్చిపోయినా యితరులకు కొంత మిగిల్చి, కొంత వెంట తీసుకు వెళ్ళున్నట్లున్నమాట. కరుణకు తనానికి విషాదానికి దగ్గర సంబంధం వుంది. సౌందర్యానికి సంతోషానికి కూడ అంతే. సౌందర్యం దర్శ చక్షువులకు ఆనందం కలుగచేయటమే కాకుండా బ్రతుక్కి బాటను కూడ వేస్తుంది. అది పిచ్చిగా పరిణమించితే చాల ప్రమాదం. సౌందర్యపు పిచ్చితో ఎన్ని జీవితాలు ఏమయ్యిందో మన ముందు వున్న చరిత్ర మనకు చెప్పకుండా వదిలిపెట్టదు.

హఠాత్తుగా తప్పింది. ఆమె నా ఎదుటే కూర్చొని వుందని, ఆలోచనలో పడితే, నవ్వి, నా చుట్టూ వున్న వాతావరణాన్ని మరచిపోతాను. యీ ఆలోచన ఒక్కటే జీవితాంతం వరకు స్నేహితుడుగా వుండేది.

"మిమ్మల్ని ఒక్కటి అడగనా?" అన్నాను ఆమె వంక చూస్తూ. నా ప్రశ్నకు ఆమె కొంచం కంగారుపడింది కాని, కంగారును అణు కోటానికి ప్రయత్నించింది.

"ఏమిటి!" అంది.

"మీరు ఎప్పుడూ దేని గురించో ఆలోచిస్తూ వుంటారనుకొంటాను." అన్నాను.

ఆమె మొదట వులిక్కిపడి తరువాత అంది. "నా ముఖం చూస్తే మీకు అలా అనిపించి వుంటుంది."

కొంచం సేపు నా కళ్ళల్లోకి చూచి తరు వాత కిటికీలో నుంచి బయటకు చూస్తూ వుంది. ఏదో దూరంలో అన్వేషిస్తూ నాకు తెలుసు. విషాదమున్న వాటికి అలా యివ్వటం యిష్టం లేకపోవటం మరో కూడటమున్నమాట.

ఆమె కళ్ళల్లోకి సూటిగా చూశాను. కళ్ళల్లో విషాద భాండం బ్రద్దలయి పొంగి పొర్ల టానికి సిద్ధంగా వుంది. పెదవులు వెక్కు దిగా అదురుతున్నాయి. నునుపు తెల్లని చెంపలు గంభీరాన్ని పులుముకున్నాయి. యీ సమయంలో నేను ఏ సానుభూతి వాక్యం పలికినా ఆమె విషాదం ఒక్కసారి ఫౌంటెన్‌లా చిమ్ముతుంది. తరువాత ఆమెను ఎలా వూరడించాలో నాకు తెలియదు.

చాలసేపటి వరకు నేనేమీ మాట్లాడ లేదు. ఆమె కిటికీలోనుంచి బయటకు చూస్తోంది. నేను ఆమె వంక చూస్తున్నాను.

కొంచం సేపటికి మరల నా వంకకు తిరిగి అడిగింది.

"ఆడదానికి బ్రతకాలంటే ఏమికావాలి?"

ఆ ప్రశ్న ఎందుకు అడుగుతూ వుందో నాకు తెలుసు కాబట్టి వెంటనే అన్నాను.

"ఆడదంటే అదిరిపోయే లోకం కావాలి"

"వింతగా వుంది మీ జవాబు. తర్వాత ఏం కావాలో చెప్పండి."

విషాదాన్నుంచి కొంత మార్పు చెందినట్లు వుంది. దానిని గమనించి ఆమెకు మరింత వుత్సాహం కల్గించుదామనే వుద్దేశంతో అన్నాను. "చూడండి సురమా! బ్రతుకు అంటే ఆడదానికి ప్రత్యేకమైన క్వాలిఫి కేషన్సు అక్కరలేదు. ప్రతి విషయంలోను ప్రతిక్షణంలోను తను ఆడదే అన్నవిషయం గుర్తు తెచ్చుకోకుండా వుండగలగాలి. అసలు స్త్రీ అంటే మరో పదార్థం లాంటిదని స్త్రీయే అనుకొంటుంది."

"మీ భావాలన్ని విరుద్ధంగా వున్నాయి. మొదటినుంచి వస్తున్న ఆశయాలను స్త్రీ ఎప్పుడూ మరచిపోదు, మిగిలిన బ్రతుకంతా యితరుల కోసమే."

"అది త్యాగం అనిపించుకోదు. తన కోసం జీవించలేని బలహీనత."

"జీవితంలో అన్ని వుండాలనుకోటం కూడ దురాశ కాదు, కాని.." యింకా ఏదో చెప్పబోయి కన్నులు బాధగా కదిలించి మెట్లు దిగి వెళ్ళిపోయింది. ఆమె ఏమి గుర్తుకు వచ్చి వెళ్ళిపోతూ వుందో అర్థ మయినా మెట్లు దిగుతూ వుంటే ఆమె వంక చూశాను. నల్లగా బారుగా వున్న జడ నడుము క్రిందుగా వింత నాట్యం చేస్తోంది. నడుములోని కదలికలు ఆ నాట్యానికి పోటీ

# శుభ వార్త



మొండి వ్యాధులకు, కడుపునొప్పి, తలనొప్పి, చర్మవ్యాధులు, వంశ వ్యాధులకు ప్రత్యేక చికిత్స. నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయించుదురు. ప్రతినెల జిల్లా ముఖ్య కేంద్రాలలో మా నాడీ ప్రవీణులతో సలహాలు. మీ జిల్లా తేది కొరకు వ్రాయండి.

**రావూస్ ప్రోడక్ట్సు,**

ఖైరతాబాద్, హైదరాబాద్–4 (H. O.)

బ్రాంచి: కర్నూలు : బుధవారపు పేట.

బ్రాంచి: గుంటూరు: ఉడిపి శ్రీ కృష్ణా లంచ్ హోమ్, స్టేషన్ రోడ్.

—SWASTIK



## టెన్‌షి హెల్త్ స్విచ్

మరియు ఉపకరణములు

ఉత్తమ సేవకు, మన్నికకు

శ్రేష్టమైనవి.



## బహుమానం రూ. 51

పిన్నలు, పెద్దలు— ఇంటిల్లిపాదీ—చదివి ఆనందించ గల కథలు, సీరియల్స్, సినిమావార్తలు, మాసఫలాలు ఇంకా ఎన్నో ఆకర్షణలతో క్రిక్కిరిసిన సరిక్రొత్త తెలుగు మాసపత్రికకు చక్కని పేరు సూచించండి. ఎన్నుకోబడిన సూచనకి రూ. 51 బహుమానం ఇవ్వ బడును. సూచనలు 25–10–66 లోగా చేరాలి.

**Model Stationery & Printing Works,**
**Sakchi. Jamshedpur.**

రచయితలకు : స్వతంత్ర రచనలు ఆర్థిస్తున్నాం. యథాశక్తి సత్కారము.

ఏజెంట్లు వివరాలకు, షరతులకు వ్రాయండి.



## పుస్తకములు

**5 పుస్తకముల సెట్టు రు. 5–50.**

(1) కొక్కోకశాస్త్రం (2) మహాగాత్ (3) మంచిన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/–. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

**SULEKHA TRADERS,**
**WAT-7) Beat No. 13. Aligarh**


# అశ్రుధార

పడ్డాయి.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత కూడ అలాగే చాలసేపు చూస్తూ కూర్చుండిపోయాను.

*　　*　　*

'ప్రేమించగలిగితే కురూపిని ప్రేమించాలి. ఆపైన చచ్చిపోవటానికి ఆహ్వానం వచ్చినా నిశ్చింతంగా వుండగలను.'

డైరీలో వ్రాసుకున్న యీ వ్యాక్యాన్ని రోజుకు ఒక్కసారైనా చదువుకుంటాను. చదువుకోగానే వెంటనే ప్రకృతి నిర్ణయాలు ద్వంద్వాలు సమాంతరాల, నియమాలు అన్నీ నా మెదడులో సంఘర్షించుతాయి. ప్రకృతిలో వున్న అన్నీ మనిషికి ఎక్కువగా వుపయోగపడ్తాయి. తనముందు ఎదురుపడిన ప్రతిక్షణాన్ని 'జీవితం' లోకి త్రోసివేయాలనుకుంటాడు మనిషి. బాహ్యంగా అగుపడుతున్న కొన్ని వ్యతిరేకాలు అంతర్గతంగా మనిషికి చాల వుపయోగపడుతున్నాయి.

జీవితం కోసం ఆరాటపడేవాడు ప్రతి నిముషాన్నుండి కొంత పిండి పుంజాకోవాలని చూస్తాడు. పుంజుకున్నది పుండంగా మారిన తర్వాత గుండె ఆగి చచ్చిపోతే?

మూడునెలలుగా అందంలేని అమ్మాయితో పరిచయం ఏర్పరచుకొని ఆమెను గురించే ఆలోచిస్తున్నాను. సౌందర్యం అంటే ఆరాధన తగ్గిందా లేక కురూపితనమంటే ప్రేమ, సానుభూతి పెరిగిందా అని ప్రశ్నించుకున్నాను. సంతృప్తికరమైన జవాబు దొరకలేదు.

కొన్ని ప్రశ్నలకు జవాబులు మనసుతోను, జీవితంతోను కూడ దొరకవు. సురమ అంటే నాకు సానుభూతి వుంది. ఆమెను పూరడించగలను. జీవితమంటే ఆశ కలిగించగలను. అయితే ఆ ఆశ ఏస్పాట్‌లో నిలువగలదో నేను కొంచెం వెతుక్కోవలసి వుంటుంది.

ఓ రోజు సాయంత్రం ఆఫీసునుంచి కొంచం ఆలస్యంగా తిరిగివచ్చాను. నాకంటే ముందే వచ్చింది సురమ. నేను వచ్చేసరికి ముందు గదిలో కూర్చుని సురమ వెక్కి వెక్కి ఏడుస్తూ వుంది. ఆమె ఏడుస్తూ వుంటే నా గదిలోకి వెళ్ళాలనిపించలేదు. వెంటనే ఆమె దగ్గరకు వెళ్ళేను. వెనుక దొడ్లో ముసలి తల్లి ఏదో పని చేసుకొంటూ వుంది.

"ఏమిటాకు సిలాగా చకుస్తున్నావు?"

వంచిన తలఎత్తి హఠాత్తుగా నావంక చూసి మరల దించుకొంది. ఆచూపు చూడగానే నాకు గల్గిన భావం యిది—గతంలోని కొన్ని గుండెలను పిండివి అంతటితో వదలిపెట్టక వర్తమానం వెంట కూడ కూని రాగం తీస్తూ వుంటాయి. బ్రతుక్కి భవిష్యత్, గతాలు తోడ్పడకపోతే వర్తమానం ఒంటరిగా మనిషిని ఏమి చేయలేదు.

ఆమె తన వికారితనాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకొని ఏడుస్తూ వుంది. సురమ కన్నీళ్ళు తుడుచుకొంటూ కూర్చుంది కాని ఏమీ మాట్లాడలేదు. నల్లగా వుబికిన ఆమె కళ్ళవంక చూస్తూ మరల అడిగాను

"ఎందుకు సురమా ఏడుస్తున్నావు?"

"శిశువుకి, ఆనందానికి దుఃఖం వుందని తెలుపుకోటానికి దారి అదే"

"ఆ దారి వలన ప్రయోజనం?

"శూన్యమే కావచ్చు. కాని, కన్నీరంతా జారిపోయిన తర్వాత మిగిలిన సారంలేని జీవితం శూన్యంలోకి జారిపోతేనే బాగుంటుంది."

"శూన్యం అందంగా వుండదు."

"అందం శూన్యం వైపు దారి చూపదు. అందరూ అందం కావాలనుకోవచ్చు. కొందరు దురదృష్టవంతులు తనకు లేని అందాన్ని యితరుల కోసం వుండాలనుకుంటారు."

"వాళ్ళు నిర్భాగ్యులు కాదు. సృష్టి యిచ్చిన ప్రతిదానికి కొంత విలువ వుంటుంది. ఆ విలువలు యితరులకు వుపయోగించాలని అనుకొని, వుపయోగించనపుడు విషాదాన్ని కొనితెచ్చుకొనేది. విషాదం కంటె క్షణకాలం వెలిగిన చిరునవ్వు జీవితానికి ఎక్కువ వెలుగునిస్తుంది."

సురమ ఏమీ సమాధానం యివ్వలేదు. దీర్ఘంగా నిట్టూర్చుస్తూ కుర్చీలో వెనక్కి వాలింది.

"ఎందుకు ఏడుస్తున్నావు?" మరల అడిగాను.

నా కళ్ళలోకి క్షణకాలం చూసి అంది, "కారణం తెలుసుకొని మీరు కూడ బాధపడ్తారు."

"మగవాడు అంత తేలికగా బాధపడడు. అన్నాను నవ్వుతూ.

"అవి పైమాటలు. నన్ను గురించి మీరు కూడ బాధపడటం నాకు యిష్టం లేదు."

"నేనడిగిన ప్రశ్నకు జవాబు అడిగాను. నువ్వు ఎందుకు ఏడుస్తున్నావో చెప్పాలి."

"చెప్పకపోతే?"

"నేను కూడ ఏడుస్తాను."

ఆమె పెదవుల మీద చిన్న దరహాసరేఖ మెరిసి మాయమయింది. వెంటనే గంభీరత తెచ్చుకొని అంది "నేను అందంగా లేను కదూ!"

ఆమె కళ్లల్లోకి సూటిగా చూశాను వులిక్కిపడి. ఆమె నా కళ్లల్లోకి సూటిగా చూచి చెప్పసాగింది. "యివ్వాళ ఆఫీసరు ఫైల్ సరిగ్గా లేకపోతే అందంగా లేనని తిట్టాడు. నేను అందంగా లేనిమాట నిజమే. కాని యీ ప్రపంచానికి కావలసింది యీ అందం సంగతే. ఆఫీసులో ఎవ్వరూ సరిగా మాట్లాడరు. అంతా ముఖం విట్లించు కుంటారు. నేను పాపపు రూపాన్నని నావంక అదోరకంగా చూస్తారు. నాకు యిన్ని బరువు గుండా వుంటే ఏడవకుండా ఎలా వుండను?"

ప్రపంచం ఆడదానిలో చూడాలనుకొనే సౌందర్యం మరిదేనిలోను చూడదు. చూడా లనుకోదు. అటువంటి మగవాడి పరిధులలో తన సౌందర్యాన్ని పరిమితం చేయటం యీ స్త్రీ నేర్చుకొని చాల సంవత్సరా లయింది. అయితే, అందమే లేని సురమ లాంటి స్త్రీ...?

సురమ వేసుకున్న ప్రశ్న నేను కూడ వేసుకొని వుండవచ్చు.

"సురమా! ఎవరో అన్నారని బాధపడటం మనల్ని మలుముకోవటమే. మనం బ్రతికేది వాళ్లకోసం కాదు. మన కోసం. అసలు మనిషి తోటిమనిషి కోసం బ్రతకడు. ప్రాణాన్ని నిలబెట్టుకోడు, యివ్వడు. కేవ లం అవసరం తీర్చుకుంటాడు. అయితే సంఘం తోటిమనిషి కోసం బ్రతకటమే అంటుంది. అలా బ్రతకటం యిష్టంలేని చాలమంది తన్నులు తిట్లుతిన్నారు. నువ్వు బాధపడటం మానివేయి."

"నన్ను ఓదార్చటానికి ప్రయత్నించ కండి. నా మనస్సు బ్రతకమంటుందికాని, లేకపోతే యీపాటికి యీసంఘం కారణం గానే చచ్చిపోయేదాన్ని."

ఆ మాటలతో ఓదార్పు కన్న ఆ మనసుకు యింకా ఏదో కావాలి. అది లభించగలిగితే జీవితం మీద ఆశ పుట్టవచ్చు.

ఓ రోజు సాయంత్రం సురమ వెనుక దొడ్లో ఏదో పని చేసుకొంటోంది. నేను ఆగదిలోకి వచ్చిన తర్వాత సురమ పనిచేస్తూ వుండగా చూడటం యిదే మొదటిసారి. ఎప్పుడూ విచారంగా కూర్చొని ఆలోచిం


సలహా

క్షోభ్యాయుని ఆనందం, బలం, శక్తిని తిరిగి యిచ్చేందుకు అద్భుతమైన మందు. నరాల బలంకు స్పెషలు వాజీకర్ణం 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్ధంటు గుణంకు రు. 27/-
వివరములు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
[illegible] బిల్డింగ్స్
హైదరాబాద్-36 (ఆంధ్ర ప్రదేశ్)

పండిత డి. గోపాలాచార్యులవారి
బ్రాహ్మామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఐటెక్స్
అలంకరణ సామగ్రి
* ఐటెక్స్ కాటుక
* ఐటెక్స్ బిందీ
* ఐటెక్స్ కుంకుమ పేస్టు


తయారు చేయువారు:
అరవింద్ లేబరేటరీస్
పోస్టు బాక్సు నెం. 1415, మద్రాసు-17.

ఓం! తత్! సత్!

సుఖ జీవిత సేవ
"సిద్ధవైద్య మహిమ"
సిద్ధుల పాటిలేని కీర్తికి ఒక తార్కాణము
కే. టి. కృష్ణమూర్తి ఆచార్లుగారి
'మేల్ మాయిల్ మందు'
(Regd)
దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి
నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొక్కులు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మిర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు నరం అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదము నందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వేళ్ళు తగ్గుట, ముక్కు చిట్లిపడుట, మూమూటకు వినుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.
1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 8-50 తపాల ఖర్చు రు. 2/-
8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 3-50 తపాల ఖర్చు రు. 1-50
సిద్ధ డాక్టర్
కే. టి. కృష్ణమూర్తి ఆచార్లు & సన్సు
5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)

కాలం తప్పి ఏదీగా చేయని సురమ ఆలోచ వని చేస్తూ వుందంటే ఏదో కొంచం విశేష ముండి వుండాలి. మెట్లు దిగి బజారుకు వెళ్తూ వుండగా యింటిలోకి తొంగి చూశాను. తడిచేయి చెంగుకు త్రాసు కొంటూ హాలులోకి వచ్చింది సురమ.

వెంటనే అడిగేశాను "ఏమిటి విశేషం. బిజీగా వున్నావనుకుంటా"

"అమ్మ భద్రాచలం వెళ్ళింది. వంట కొటుం తప్పదు కనక ప్రయత్నం చేస్తు న్నాను." అంది.

"ఆడవాళ్ళా? వంట చేయటమా? మ్యాన్ ఆఫ్ కల్చర్.. అట్టు ప్రపంచానికేసి చూడదు.. పోయి ముందు కూర్చున్న మగ వాడు వండించటం చేతగాక బిక్కముఖం వేసుక్కూర్చున్నాడు" అన్నాను హాస్యధోరణిలో.

నా హాస్యాన్ని ఆమె లెక్కించినట్లులేదు, అంది "అమ్మ వారంరోజుల వరకు రాదు. అంతవరకు వంటరిగా వుండాలంటే నాకు భయం."

తన్ను చూచి తాను భయపడే వాళ్ళె ప్పుడూ ఒంటరిగా వుండరు. నలుగురి మధ్య నిలబడి తనని కాసేపు మరచిపోవటానికి ప్రయత్నించుతారు. సురమ తన కురూపి తనాన్ని దృష్టికి తెచ్చుకొని భయపడుతూ వుంటుంది. ఆ విషయం దృష్టిలో వుంచు కొని అన్నాను. "సురమా! నీకభ్యంతరం లేకపోతే రాత్రుళ్ళు నా గదిలో పండుకో"

ఆమెకళ్ళల్లోకి సూటిగాచూశాను. ఆమె తల ఎత్తినా కళ్ళల్లోకి తడబడుతూ చూచి చూచి "వద్దు.. వద్దు.. యింక ఎప్పుడూ అలా అనకండి" అని తలదించుకొంది.

యిప్పుడు ఆమె యింకా దేనిని గురించి భయపడుతుందో కూడ తెలిసింది. అయినా దానిని యింకా పొడిగించి సురమను బాధ పెట్టటం యిష్టంలేక బజారుకు వెళ్ళి పోయి రాత్రి తొమ్మిదింటికి తిరిగివచ్చాను.

సన్న సన్నగా తుంపర పడుతోంది. దాని కనుగుణంగానే గాలి కూడ వీస్తోంది. కొంచం చలిగా వుంది. గడియారం గంటకాలాన్ని పొడిగించి పదిసార్లు మ్రోగి మరల తన పని చూసుకొంటోంది. గది తలుపులు, కిటికి తలుపులు బిగించి ఏదో పుస్తకం తిరగ వేస్తున్నాను.

తలుపు మీద చప్పుడయింది.

పుస్తకంలో మునిగిపోయి మొదట అం తగా లక్ష్యపెట్టలేదు. కాని మరల చప్పుడు ఎక్కువయింది. లేచి వెళ్ళి తలుపుతీశాను.

సురమ—ఆశ్చర్యపోయాను.

## ● అశ్రుధార

చాప, దిండు, బెడ్‌షీట్‌తో సహా వచ్చింది. ఆమెను చూచి ఆశ్చర్యాన్నుంచి తేరుకొనే లోపల ఆమె నన్ను తోసుకొంటూ లోపలకు వెళ్ళి చాప పరుచుకొని, దుప్పటి పరుచుకొని నావంక తిరిగి అంది "ఏమిటి అలా చూస్తు న్నారు! తలుపు వేయాలని లేదా? నాకు చలిగా వుంది, తలుపు వేయండి" అని చాప మీద వెల్లకిలా పండుకొంది. తలుపులకు గడియవేసి నేను నా మంచం మీద చేరుకొని అన్నాను. "ఆడదానికి భయాన్ని చూచి భయపడటం అలవాటు."

సురమ నా వంక చూచి ప్రక్కన కిటి కీలో వున్న పత్రిక తీసి పేజీలు త్రిప్పు తోంది ఏమీ మాట్లాడలేదు. నేను పుస్త కం చదవటంతో మునిగిపోయి ఓ గంట గడిపేశాను. పుస్తకం చదవటం పూర్తయే సరికి సురమ నిద్రపోవటానికి ప్రక్రమిం చింది. వెల్లకిలా పడుకొని వుంది. గుండెల మీద పేజీలు విడదీసిన పత్రిక పడివుంది. ఆమె ఉచ్ఛ్వాశ నిశ్వాశాలకు పత్రిక ఎగిరెగిరి పడ్తోంది. ఆమె కనుల వంక చూశాను. మూసుకుపోయిన కళ్ళల్లో ఎంతో తృప్తి అగుపడ్తోంది.

బయట వర్షం ఎక్కువయింది. అప్పు డపుడు వురిమిన శబ్దం వస్తోంది. లైటు ఆర్పివేసి బెడ్‌లైటు వేసి సురమ వంక చూస్తూ ఆలోచించసాగాను.

చిరు చీకటి వ్యాపించిన నా గదిని, అం దులో వున్న సురమను, నన్ను బయటనుంచి చూచి యీసంఘం ఏమి చేయగలదో నాకు తెలుసు. నన్ను సురమనులు నేరస్తుగా నిలబెడ్తుంది. తన దగ్గర ఏదో శాసనం వుందని చూపించి నేరస్తులగా నిర్ణయించు తుంది యీసంఘం. అందుకు నేను భయ పడను, బాధ పడను.

మేము నేరస్తులుగా మారిన తర్వాత నేను తనకోసం ఏమి చేస్తున్నానో సురమవూహించు కొంటే అంతేచాలు.. ఆమె నా గుండెల మీద వాలిపోగలదు. ఆనందంగా బ్రతక గలదు. నా ఆశయం నెరవేరితే నేరస్తుడి గానే కాదు, మహాపాపిగా చిత్రించబడ్డా సహించగలను.

నేరం—పాపం—సంఘం—యీ మూడిం టికి సంబంధం వూహకేగాని వాస్తవానికి చాల దూరం. సంఘంలో చేయటానికి నేరమయితే ఆపని తన సుఖం కోసం చాటుగా నైనా చేయగలదు. యిటువంటి ఎవ్వేసి [illegible] దారి చూపేది సంఘమే అంటే ఘొల్లుమని ఏడుస్తుంది కూడాన్ను. అయితే నేను యీ సంఘానికి చాటుగా వుండి సురమను బ్రతుకుమార్గంతో ముందుకు తీసుకువెళ్ళదలచుకోలేదు. సంఘం అక్షిం తలు వేసినా, శాపం యిచ్చినా బాహ్యంగానే చేస్తాను.

వెక్కివెక్కి ఏడ్పు వినబడటంతో నా ఆలోచనలు తెగిపోయాయి. సురమ వెక్కి వెక్కి ఏడుస్తూ వుంది. ఎందుకో అర్థం కాలేదు. లేచి లైటువేసి చాప మీదే సురమ ప్రక్కన కూర్చుని ఆమె ముఖాన్ని నావైపుకు త్రిప్పుకొని అడిగాను.

"సురమా ఎందుకు ఏడుస్తున్నావు?"

చాలసేపటికి ఆమెనుంచి జవాబు రాలేదు. చాలసేపటికి ఏడ్పును ఆపుకొని అంది "అమ్మకు నేనంటే పూర్తి నమ్మకముంది."

"దేనికి? ఏమిటది?" అర్థంకాక కొంచం ఆదుర్దాగానే అడిగాను. "తను భద్రాచలం వెళ్ళేటప్పుడు మీ గదిలోనే పడుకోమని చెప్పివెళ్ళింది. పెళ్ళికాని ఆడపిల్లకు ఏతల్లి అలా చెప్పదు. కాని, అమ్మ నమ్మకం—నా కురూపితనం ఎటువంటి ప్రమాదానికి దారి తీయదని."

సురమ మాటలకు వులిక్కిపడ్డాను. మాతృత్వం కూడా సౌందర్యాన్ని ఆరాధించు తుందా? చటుక్కున మొలకెత్తిన నాప్రశ్నకు జవాబు దొరకలేదు. యీలోపల సురమ అంటోంది "ప్రపంచంలో ప్రతి ఒక్కళ్ళు నాకు ఏదో విధంగా అన్యాయం చేస్తున్నారు. అమ్మనుంచి ఆఫీసరు వరకు నన్ను అంతర్గ తంగా బాధించుతూనే వున్నారు. నేను చచ్చిపోవాలి.. చచ్చిపోవాలి."

కను కొలనులోనుంచి బిందువులు జల జల రాలి క్రిందపడ్డాయి. ఆమె కన్నులు తుడుస్తూ అన్నాను "సురమా! నిన్ను ఎవరూ బాధ పెట్టటంలేదు. నువ్వు ఆ కోణంలో ప్రతివాళ్ళను చూస్తున్నావు. నువ్వు చచ్చి పోనవసరంలేదు. నువ్వు పుట్టింది ఆత్మ హత్య చేసుకోటానికి కాదు, ఆశలతో బ్రతకటానికి. ఆ ఆశ నేను కల్గించగలను. నాయీ గుండెలలో నీకు శాశ్వత శాంతి ప్రాసాదాన్ని నిర్మించుతాను సురమా?" అని ఆమెను గుండెలకు అదుముకున్నాను.

ఆమె వెచ్చని కన్నీటితో నా గుండెలు తడిసిపోయాయి. ఆమె గుండెలలోనుంచి పొంగిన ఆ కన్నీరు నన్ను నునువెచ్చని స్పర్శతో పులకింపజేసింది. ఆ పులకింతలో ఆమె నన్ను మరింత గట్టిగా హత్తుకుంది. ●